

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 268 మంగళవారం 20 జనవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

## ఆ దాడులు నేరస్థులు చేసినవే

### హిందువులపై దాడులు.. స్పందించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం

వాటిలో మతపరమైన ఉద్దేశాలు లేవంటూ ప్రకటన

చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవేనన్న బంగ్లాదేశ్

645 ఘఘటనల్లో 71 మతపరమైనవని వెల్లడి

50 ఘటనలపై కేసు నమోదు చేసినట్లు వెల్లడి






# సమ్మక్క-సారలమ్మ ప్రాకారాల ఆవిష్కరణ

### మేడారంలో మొక్కులు చెల్లించిన ముఖ్యమంత్రి

వరంగల్ **జజనవరి19 (జర్నలిస్ట్ వార్త):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెలతో పాటు ప్రాకారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఉదయం 6.57 గంటలకు మేడారం ప్రాకారానికి సీఎం మంత్రులు, తన కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. వారికి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయ వాయిద్యాలతో పాటు గుస్సాడి నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ గడి పూజారులు.. సీఎం, మంత్రులను గద్దెల వద్దకు ఆహ్వానించారు. తొలుత రూ.101 కోట్లతో నిర్మించిన మేడారం గద్దెలు, నూతన ప్రాకారం పునరుద్ధరణ పైలాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సీఎం, తన మనువడితోపాటుమిగతా 2లో...



## ఫిరాయింపుల కేసులో స్పీకర్‌కు సుప్రీం నోటీసులు



న్యూఢిల్లీ **జనవరి 19 :**
పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్ పై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కారు గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారని,మిగతా 2లో...

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్

విమానాశ్రయానికి వెళ్లి స్వయంగా స్వాగతించిన ప్రధాని మోదీ

భారతీయ సంప్రదాయ ఉయ్యాలతో పాటు ప్రత్యేక కానుకల బహూకరణ

"నా సోదరుడు" అంటూ సోషల్ మీడియాలో ప్రధాని మోదీ పోస్ట్

ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు

న్యూఢిల్లీ **జనవరి19 (జర్నలిస్ట్ వార్త):**
భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఘన స్వాగతం పలికారు. ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి, ఢిల్లీ విమానాశ్రయానికి స్వయంగా వెళ్లి ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా లోక్ కల్యాణ్ మార్గ్‌లోని మిగతా 2లో...



## ట్రంప్‌తో ఢీ అంటే ఢీ

యూఎస్ ఉత్పత్తులపై రూ.10 లక్షల కోట్ల టారిఫ్‌లు

యూఎస్‌కు యూరప్ ప్రతీకార దెబ్బ..!-ఒక్క తాటిపైకి 27 దేశాలు

**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ ఉన్మాదాన్ని ఎదుర్కోవడానికి యూరోపియన్ దేశాలు ముల్లును ముల్లుతోనే తీయాలనే పద్ధతిని ఎంచుకున్నాయి. యూరప్ దేశాల (ఈయూ)పై ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 10 శాతం పన్ను విధిస్తానన్నమిగతా 2లో...




### బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా

## నితిన్ నబీన్ ఏకగ్రీవం



ఉదయం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్

జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక

గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం

న్యూఢిల్లీ **జనవరి19 (జర్నలిస్ట్ వార్త):**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా మిగతా 2లో...

# ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

### ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా

### బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటి సింం భట్టి

ఖమ్మం**జనవరి19 (జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది.మిగతా 2లో...



## కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ

సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం

8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే

కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం



# అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు

### నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ ఆదేశించాలి

### పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న

హైదరాబాద్,**జనవరి19 (జర్నలిస్ట్ వార్త):**
నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.మిగతా 2లో...



## పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

### తెలంగాణ హైకోర్టు విచారణ...

### ఫిబ్రవరి 25కు వాయిదా



## హరీశ్‌రావుకు సిట్ నోటీసులు

### ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

### నేడు విచారణకు హాజరు కావాలన్న అధికారులు

హైదరాబాద్,**జనవరి19 (జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో ప్రకంపనలు రేపుతోన్న ఫోన్‌ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకున్నది. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావుకు సిట్ అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణ నిమిత్తం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. దీంతో ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతో పాటు మరికొందరు అధికారులు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలను విచారించిన సిట్ అధికారులు తాజా నోటీసుతో తమ అస్త్రాలను బీఆర్ఎస్ అగ్రనేతలపై ఎక్కుపెట్టినట్టయ్యింది. గతంలో ఈ కేసుకు సంబంధించి ఐ ఛానెల్ సీఈఓ శ్రవణ్‌రావును విచారించిన మిగతా 2లో...



# కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ

**సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష**

**పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం**

**8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే**

**కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం**

హైదరాబాద్, **జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ÷ళ్లైను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ూష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్చు





(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగదారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవడానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

# అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమిషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు.కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.

## ఫిరాయింపుల కేసులో స్పీకర్‌కు సుప్రీం నోటీసులు

**(మొదటి పేజీ తరువాయి)** వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డితో సహా పలువురు గతేడాదిజనవరిలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ తరువాత వాదనలు జరుగుతుండగానే మార్చి 18న బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్(సివిల్) దాఖలు చేశారు. ఇందులో దానం నాగేందర్ ని ప్రతివాదిగా చేర్చారు. ఈ అన్నీ పిటిషన్లపై గతంలో సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపి గత జులై 31 వరకు ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించారు. అయితేడ స్పీకర్ కార్యాలయం ఈ మూడు నెలల కాలం ముగించే సమయానికి మరింత సమయం కావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది.మరోవైపు బీఆర్ఎస్ నేతలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్ సుప్రీం ధర్మాసనం విచారణ జరిపి నాలుగు వారాల సమయం ఇస్తూ, రెండు వారాల్లో ఫిరాయింపులపై పురోగతిపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఇదిలా ఉండగాడ గత సీజేఐ బెంచ్ ఆదేశాలను పాటించని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని ఆలేటి ఈనెల 11న సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వివరాలను పొందుపరిచారు. తాజాగా దానం నాగేందర్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను ఈ పిటిషన్‌లో ప్రస్తావించారు.తాను ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నానని దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలను ఇందులో జోడించారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ఆలేటి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సుప్రీం ఆదేశాలు పాటించని స్పీకర్ పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై జస్టిస్ ఏజీ మసీహ్ స్పందిస్తూ ఇతరులు (బీఆర్ఎస్) దాఖలు చేసిన పిటిషన్లతో ఈ ధిక్కరణ పిటిషన్ ను ట్యాగ్(జత) చేస్తున్నట్లు తెలిపారు. అలాగే స్పీకర్ కు నోటీసులు జారీ చేసింది. కాగా, ఈ పిటిషన్ పై మరోసారి మార్చి 9న విచారణ జరిపే అవకాశం ఉన్నట్లు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ కేసుల జాబితాలో చేర్చింది.

## హరీశ్‌రావుకు సిట్ నోటీసులు

సమయంలో వెల్లడైన అంశాలను పరిగణనలోకి తీసుకొని హరీశ్‌రావును విచారించడానికి సిట్ అధికారులు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది.ప్రస్తుతం సిట్‌కు నాయకత్వ వహిస్తున్న నగర పోలీస్ కమిషనర్ వి.సి సజ్జనార్ నేతృత్వంలోని అధికారుల బృందం హరీశ్‌రావును నేరుగా విచారించనున్నట్టు తెలిసింది. కాగా పంజాగుట్ట పోలీస్‌లో నమోదైన ఫోన్‌ట్యాపింగ్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవలనే హరీశ్‌రావుకు ఊరటనిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అయితే సిట్ దర్యాప్తు జరుపుతున్న ఫోన్‌ట్యాపింగ్ విషయంలో మాత్రం అధికారులు హరీశ్‌రావు పాత్రకు సంబంధించి విచారణలో ఆచి తూచి అడుగులు వేస్తున్నట్టు సమాచారం. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతో పాటు మరికొందరు అధికారులను విచారించిన సమయంలో ఫోన్‌ట్యాపింగ్‌కు ప్రేరణనిచ్చిన అప్పటి బీఆర్ఎస్ అగ్రనాయకులు ఎవరు అనే విషయమై దర్యాప్తు అధికారులు ఆరా కూడా తీశారు.ప్రస్తుతం హరీశ్‌రావును విచారణకు పిలిచిన అధికారులు.. అవసరమైతే శ్రవణ్‌రావు, ప్రభాకర్‌రావులను కూడా పిలిచి హరీశ్‌రావుతో కలిపి విచారించే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు సుప్రీంకోర్టు సైతం ప్రభాకర్‌రావుకు ముందస్తు బెయిల్ ఇచ్చినంత మాత్రానా అవసరమైతే పిలిచి, ఆయనను విచారించవచ్చు అని సిట్‌కు సూచించిన విషయం కూడా తెలిసిందే.

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితిన్ నబీన్ ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది.నితిన్ నబీన్ (46) బీహార్ రాష్ట్రానికి చెందినవారు. ఆయనను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత ఏడాది డిసెంబర్‌లో బీజేపీ ప్రకటించింది. ఆయనను పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వెలువడ్డాయి. నబీన్‌కు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నబిన్ నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# ఆ దాడులు నేరస్థులు చేసినవే

**హిందువులపై దాడులు.. స్పందించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం**

న్యూఢిల్లీ **జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** తమ దేశంలో హిందువులు, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం స్పందించింది. తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగిన వ్యక్తులు చేసినవేనని, వాటిలో మతపరమైన ఉద్దేశాలు లేవని తెలిపింది. మైనారిటీలకు సంబంధించి గత ఏడాది 645 ఘటనలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కార్యాలయం వివరాలు వెల్లడించింది.వాటిలో 71 ఘటనల్లో మతపరమైన కోణాలు ఉన్నట్లు పేర్కొంది. ఆలయాలపై దాడులకు సంబంధించి 38 ఘటనలు నమోదైనట్లు తెలిపింది. ఆ 71 ఘటనలకు సంబంధించి 50 అంశాల్లో పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించింది. మిగిలిన 21 ఘటనలపై తగిన చర్యలు తీసుకున్నామని పేర్కొంది. నేరం ఏదైనా తీవ్రంగానే పరిగణిస్తున్నామని బంగ్లాదేశ్ స్పష్టం చేసింది.మరోవైపు, ఈ ప్రకటనను బంగ్లాదేశ్ హిందూ, బుద్ధిస్ట్, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి ప్రకటనలు నేరస్థులను ప్రోత్సహించి, వారికి శిక్షపడదనే భావనను కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. గత మూడు వారాల వ్యవధిలోనే 10 మందికి పైగా హిందువులు బంగ్లాదేశ్‌లో హత్యకు గురయ్యారు. దీంతో అక్కడి హిందువులు, ఇతర మైనారిటీల భద్రతపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ దాడులపై చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్‌పై ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

## సమ్మక్క-సారలమ్మ ప్రాకారాల ఆవిష్కరణ

తన ఎత్తు (82 కిలోలు) బంగారాన్ని (బెల్లం) వీరవనితలకు మొక్కులుగా సమర్పించారు. సమ్మక్క గద్దెల వద్దకు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులకు మంత్రి సీతక్క నుదుట తిలకందిద్దారు. అనంతరం సీఎం దంపతులు సమ్మక్కకు సారెను సమర్పించారు. ఈ సందర్భంగా సమ్మక్క పూజారులు సీఎం దంపతులు, కుటుంబ సభ్యులు, మంత్రులకు కంకణాలు కట్టారు.అనంతరం సారలమ్మ గద్దె వద్దకు చేరుకొని సారెను సమర్పించి మొక్కులు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ ఉదయం 7.30 గంటలకు ముగిశాయి. అనంతరం 8గంటలకు హెలికాప్టర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండ్రోజుల పర్యటన ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ఈ పూజా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జి. వివేక్, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, పి. సుదర్శన్‌రెడ్డి, విప్ డాక్టర్ రామచందర్‌నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, నాయిని రాజేందర్‌రెడ్డి, మురళీనాయక్, తెల్లం వెంకట్రావు, కోరెం కనకయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఉదయం 6.30 గంటలకే గద్దెల వద్దకు చేరుకోవడంతో అధికారులు ఎంత హడావుడి చేసినా ప్రాకారం రాతి స్తంభాలకు పూల అలంకరణను సకాలంలో పూర్తి చేయలేకపోయారు. ఒకవైపు సీఎం, మంత్రులు వస్తుండగానే వెనుక వైపు రాతి స్తంభాలకు పూల దండలు కడుతున్న పరిస్థితి కనిపించింది.

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్

యూఏఈ అధ్యక్షుడికి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని మోదీ భారతీయ సంస్కృతి, నైపుణ్యానికి ప్రతీకగా నిలిచే ప్రత్యేక కానుకలను అందజేశారు. గుజరాతీ కుటుంబాల్లో తరతరాలుగా బంధాలకు కేంద్రంగా ఉండే, చేతితో చెక్కిన అందమైన చెక్క ఉయ్యాల (ఝూలా)ను బహుకరించారు. యూఏఈ 2026ను 'కుటుంబ సంవత్సరం'గా ప్రకటించిన నేపథ్యంలో ఈ కానుకకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. దీంతో పాటు, కశ్మీర్‌కు చెందిన సుప్రసిద్ధ పష్మీనా శాలువాను తెలంగాణలో తయారైన వెండి పెట్టెలో పెట్టి అందజేశారు."నా సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. బలమైన భారత్-యూఏఈ స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన తెలియజేస్తోంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. యూఏఈ అధ్యక్షుడి తల్లి షేఖా ఫాతిమాకు కూడా పష్మీనా శాలువాతో పాటు, వెండి పెట్టెలో కశ్మీరీ కుంకుమపువ్వును బహూకరించారు.ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన రంగాల్లో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ పర్యటన ద్వారా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించనున్నారు. గత దశాబ్ద కాలంలో యూఏఈ అధ్యక్షుడు భారత్‌లో పర్యటించడం ఇది ఐదోసారి కావడం గమనార్హం.

# ట్రంప్‌తో ఢీ అంటే ఢీ

(మొదటి పేజీ తరువాయి)

డోనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను గనుక అమలు చేస్తే అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలకు సిద్ధం అవుతోన్నాయి. యూఎస్‌పై 93 బిలియన్ పౌండ్ల (108 బిలియన్ డాలర్లు) విలువైన అమెరికా వస్తువులపై టారిఫ్‌లు విధించేందుకు ఈయూ సంప్రదింపులు జరుపుతోంది.

ఇది భారత కరెన్సీలో రూ.10 లక్షల కోట్లకు సమానం కావడం విశేషం. ప్రధానంగా బోయింగ్ విమానాలు, అమెరికా తయారీ కార్లు, బోర్బన్ (వైన్) వంటి పారిశ్రామిక వస్తువులపై భారీగా సుంకాలు వేయాలని ఇయు లక్ష్యంగా చేసుకుంది.అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. అమెరికాపై టారిఫ్‌లతో పాటు అదనపు ఎదురుదాడి చర్యలను కూడా ఈయూ పరిశీలిస్తోంది. అయితే ముందుగా దౌత్యపరమైన పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తోంది. ట్రంప్‌ను వాణిజ్యంగా ఎదుర్కోవడానికి వీలుగా ఇయులోని 27 దేశాల ప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు.అమెరికాపై సాధ్యమైనంత వరకు ప్రతీకార చర్యలను తీసుకోవడానికి ఈ వారం చివరలో మరోమారు బ్రస్సెల్స్‌లో ఈయూ నేతలు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇయు కూటమిలోని దేశాలన్నీ డెన్మార్క్ గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా ఐక్యంగా ఉన్నాయని యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోని యో కోస్టా ఆదివారం ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పష్టం చేశారు. "ఏ రకమైన ఒత్తిడి నుంచైనా తమని తాము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం" అని ఆంటోనియా కోస్టా పేర్కొన్నారు.డానిష్ స్వయంప్రతిపత్తి భూభాగ మైన గ్రీన్‌ల్యాండ్‌లో నాటో సైనిక విన్యాసాలను ప్రారంభిస్తామని ఇయులోని ఎనిమిది దేశాలు ప్రకటించడంతో ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికాకు విక్రయించేలా ఈయూ అంగీకరించాలని లేదంటే ఫిబ్రవరి 1 నుంచి ఎనిమిది యూరోపియన్ దేశాల వస్తువులపై 10 శాతం టారిఫ్ విధిస్తానని, జూన్ నాటికి అది 25 శాతానికి పెరుగుతుందని ట్రంప్ శనివారం మరింత కవ్వింపు ప్రకటనను చేశారు. దీనిని ఇయు మరింత సవాల్‌గా తీసుకుందని తెలుస్తోంది.

## పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

**తెలంగాణ హైకోర్టు విచారణ...**

**ఫిబ్రవరి 25కు వాయిదా**

హైదరాబాద్,**జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరఫున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై ÷ల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

అక్షరం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేతకు ఘన నివాళులు




**తల్లాడ/జనవరి19(జర్నలిస్ట్ వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంతో పాటు జెకె నగర్, జగన్నాధపురం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మోటార్‌సైకిల్ ర్యాలీలు చేపట్టి ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నార పోగుప్రసాద్ బాబు మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలు రాత్రి పొద్దుపోయేవరకు ఎన్టీఆర్ కి నివాళులు అర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. వర్ధంతి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ గారి ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, అందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## గొల్లమందల శ్రీనివాసరావు (సుబ్బు)కు నివాళులర్పించిన సర్పంచ్ కోడూరు వీర కృష్ణ



**తల్లాడ/జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన గొల్లమందల శ్రీనివాసరావు (సుబ్బు) ఇటీవల కరెంట్ షాక్‌తో మృతి చెందగా, వారి దశదిన కార్యక్రమాన్ని సోమవారం గొల్లగూడెంలోని వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోడూరు వీర కృష్ణ ఉమాదేవి హాజరై, శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు.
ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ దుర్గారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇస్నేపల్లి వీరయ్య, గొల్లమందల సింహాద్రి, సుందర్‌రావు, ఇస్నేపల్లి దాసు, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు (పెద్ద మాదిగ), ఇస్నేపల్లి లక్ష్మణ్, పగిడిపల్లి సురేష్, ఏసోబు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ అమ్మవారికి పంచామృత అభిషేకం





**స్టేషన్ ఘన్పూర్/జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారి దేవాలయంలో మౌని అమా వాస్య సందర్భంగా ఆదివారం రోజున అమ్మవారి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్ర మాలు,తదితర పూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితర ణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్ర మంలో అర్చకుడు జీడి కంటి వరుణాచార్యులు, గ్రామ సర్పంచ్ మారపాక సుజనా శ్రీనివాస్, పండుగ రాజేశ్వర్ , పండగ బుచ్చయ్య, పండుగ ఉప్పలయ్య, పండుగ సాంబరాజు, శేఖర్, రాజు దేవలయ ధర్మకర్తల మండలి సభ్యులు,భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కడియం శ్రీహరి





**ధర్మసాగర్,/హనుమకొండ బ్యూరో జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):**
ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల మొండయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖాన్ని పంచుకున్నారు. కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చి, ఆర్థిక సహాయం అందజేశారు. మొండయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేమన పద్యాలు విలువల పాఠశాలలు

### జీవిత సత్యానికి దర్పణం వేమన సాహిత్యం - సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావు







**సత్తుపల్లి/జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** వేమన పద్యాలు నైతికత, మానవీయ విలువలను పెంపొందించడంతో పాటు మాతృభాషపై మమకారం, జ్ఞాపకశక్తిని మరింతగా పెంచుతాయని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అన్నారు. యోగి వేమన తన పద్యాల ద్వారా తెలుగు ప్రజల జీవన విధానాన్ని, సమాజంలోని మంచిచెడులను సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యే సరళమైన భాషలో వివరించారని తెలిపారు. వేమన ఫౌండేషన్ (అనంతపురం) వారి సౌజన్యంతో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో సోమవారం వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ రాజేశ్వరరావు, వేమన పద్య ధారణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రిటిష్ అధికారి సీపీ బ్రౌన్ వేమన పద్యాల్లోని గొప్పతనాన్ని గుర్తించి వాటిని ఆంగ్లంలోకి అనువదించడం ద్వారా ప్రపంచ సాహిత్య వేదికపై వేమనకు ప్రత్యేక స్థానం కల్పించారని కొనియాడారు. అక్షరాన్ని ఆయుధంగా మలచుకుని సమాజంలో మార్పు తీసుకువచ్చిన మహానుభావుడు వేమన అని అన్నారు.

**అక్షరాయుధంతో సామాజిక విప్లవం**

విశ్వశాంతి విద్యాలయ ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, సహజ కవి వేమన రచించిన పద్యాలు ప్రతి వ్యక్తి నోట సహజంగా పలికేలా ఉన్నాయని తెలిపారు. "విశ్వదాభిరామ వినుర వేమ" అనే మాట వినని తెలుగు వారు లేరని అన్నారు.
వేమన పద్యం ఒక వేదంలా తరతరాలకు మార్మోగుతూనే ఉంటుందని పేర్కొన్నారు.
ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా దేశాటన చేసిన వేమన, సామాన్యుల భాషలో పద్యాలు అల్లడం ప్రారంభించారని వివరించారు. ఆయన పద్యాలలో నీతితో పాటు మూఢనమ్మకాలు, కుల వివక్ష, మత మౌఢ్యంపై తీవ్ర విమర్శలు ఉన్నాయని చెప్పారు. సమాజంలోని కుళ్లను కడిగేయడానికి తన పద్యాన్ని ఆయుధంగా వాడిన విప్లవ కవిగా వేమనను అభివర్ణించారు.
వేమన బోధించిన సత్యాలు ఏ ఒక్క మతానికో, దేశానికో పరిమితం కావని, అందుకే ఐక్యరాజ్యసమితి ప్రపంచ కవుల జాబితాలో వేమనను చేర్చిందని తెలిపారు. వేమన జయంతిని నిర్వహించడం ఆ మహనీయుడికి మనం అందించే కనీస గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ మాటలు అవివేకం

**ఖమ్మంలో బీజేపీ లేదనడం హాస్యాస్పదం**

**మహారాష్ట్ర ఫలితాలు చూసి మతిభ్రమించినట్లుగా వ్యాఖ్యలు**

**మరోసారి నోరు జారితే కాంగ్రెస్ కార్యాలయం ముట్టడిస్తాం బీజేపీ హెచ్చరిక**




**ఖమ్మంబ్యూరో/జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలు పూర్తిగా అవివేకపూరితమైనవని, రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ మేరకు ఖమ్మం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఖమ్మం 1వ టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు.
ఈ సందర్భంగా గడీల నరేష్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో బీజేపీ ఎక్కడా లేదన్న సీఎం వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. బీజేపీ లేకపోతే ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 100కు పైగా వార్డులు, ఐదు ఉపసర్పంచ్ స్థానాలను బీజేపీ ఎలా కైవసం చేసుకుందని ప్రశ్నించారు.
మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు చూసి సీఎం రేవంత్ రెడ్డి బిత్తరపోయారని, అమావాస్య నాడు మతిభ్రమించినట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభంజనాన్ని తట్టుకోలేకనే ఇటువంటి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

**దేశమంతా కమల వికాసం**

జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైందని, కానీ దేశవ్యాప్తంగా బీజేపీ కమల వికాసం కొనసాగుతోందని గుర్తుచేశారు. దేశమంతా ప్రజలు బీజేపీకి అండగా నిలుస్తున్న వేళ. ఖమ్మం జిల్లాపై సీఎం ఈ విధంగా మాట్లాడటం తగదని అన్నారు. రాబోయే రోజుల్లో ఖమ్మం ప్రజలే సీఎంకు తగిన రాజకీయ సమాధానం చెబుతారని హెచ్చరించారు.

**దళితులకు కాంగ్రెస్ ద్రోహం**

దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల రిగాన్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టులను నెత్తిన పెట్టుకొని తిరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి దళితులకు రాజ్యాధికారం ఇవ్వడంలోనూ, బీసీలకు న్యాయం చేయడంలోనూ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రమే దళితులను అక్కున చేర్చుకొని రాజ్యాధికారంలో సముచిత స్థానం కల్పించిందన్నారు.
ఇకపై బీజేపీపై మరోసారి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని, జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.
ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పాలేపు రాము, పొట్టిమూతి వాణి, బొడ్ల శ్రీను, కడుదుల ప్రభాకర్, రామచంద్రం, తుమ్మ ఇందు, మేడ సంపత్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల్లారా భాష మార్చుకోండి

### బేషరతుగా క్షమాపణ చెప్పండి బీఆర్ఎస్ నేతల ఆగ్రహం



**నర్సంపేట/జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ఉద్యమనేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుల వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ నాయకులు తమ భాషను తక్షణమే మార్చుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, నర్సంపేట రూరల్ మండల మాజీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా నర్సంపేట మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలు, మట్టి దందా, ప్రభుత్వ భూముల ఆక్రమణ వంటి అంశాలపై ఆధారాలతో సహా ప్రజల పక్షాన పత్రికల ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారని తెలిపారు. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గత రెండేళ్లుగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ప్రజల ఆస్తులను, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత వహించాలా? లేక అధికారులను చట్టాలకు లోబడి పని చేయించే బాధ్యత వహించాలా? అనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత ప్రశ్నిస్తే, తన కింది స్థాయి నాయకులతో మహిళల ముందు కూడా సభ్య సమాజం సిగ్గుపడేలా అసభ్య పదజాలంతో మాట్లాడించడం ఇదేనా కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అని మండిపడ్డారు. తాము మట్టి దందా, మైనింగ్ దోపిడీకి పాల్పడలేదని నిజమైతే ప్రజలకు ఎందుకు సమాధానం చెప్పడం లేదని నిలదీశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు గొడవలు, అల్లర్లు రెచ్చగొట్టేలా మాట్లాడి ఎన్నికలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నిధులను రద్దు చేసి, నాణ్యతలేని పనులు, కాంట్రాక్టులకే పరిమితమైందని విమర్శించారు.
"మేము కూడా మీలా అసభ్యంగా మాట్లాడగలం. కానీ మా నాయకుడు మాకు నేర్పిన సంస్కారం అది కాదు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దిన నాయకుడు. అలాంటి గౌరవనీయుడిపై చిల్లర భాష వాడే ముందు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోండి" అని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ఉపాధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, పట్టణ యువత అధ్యక్షులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క సారలమ్మ జాతర దుకాణాల వేలం

**వేలం ద్వారా రూ.6లక్షల 18వేలు ఆదాయం**




**భీమదేవరపల్లి/జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరలో తాత్కాలిక దుకాణాలకు సోమవారం వేలం నిర్వహించారు. దేవాదాయశాఖ అధికారి పి.కిషన్ రావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, వార్డు సభ్యుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో జరిగిన వేలంలలో కొబ్బరికాయల విక్రయం గొల్లేన మహేష్ రూ1,35,000లకు దక్కించుకున్నారు. ప్రత్యేక దర్శనం, టెంకాయ టికెట్లు జారీ చేసేందుకు మాడుగుల క్రాంతి కుమార్ రూ.1,45,000లు, (చిన్న తీర్థం) కోళ్ల విక్రయాల కోసం ఎండి తకిల్ రూ.42,000లకు, అమ్మవారి దగ్గర బంగారం (బెల్లం) సేకరణకు గొల్లైన మహేష్ రూ.1,25,000లు, లడ్డు పులిహోర విక్రయాలు చిట్కూరి నితిన్ రూ.1,71,000 వేలంలో దక్కించుకున్నారు. రూ.6,18,000 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వీరేశం, అధికారులు, ప్రజలు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు









**వర్ధన్నపేట / జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):** మహిళల ఆర్థిక స్వావలంబనతోనే సమాజం సుస్థిర అభివృద్ధి సాధ్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు స్పష్టం చేశారు.

వర్ధన్నపేట పట్టణంలోని ఎం.ఎం.ఆర్. కళ్యాణ మండపం నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడంతో పాటు, 122 మహిళా సంఘాలకు 28 లక్షల 84 వేల 141 రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. తొలుత మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కి, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి కి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనతోనే కుటుంబాలు, సమాజం బలోపేతం అవుతాయని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా చిన్న తరహా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగవచ్చని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించే లక్ష్యంతో రూపుదిద్దుకున్నదని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవానికి నిదర్శనమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు రావాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో మహిళల అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు తన వంతుగా నిరంతరం అందిస్తానని హామీ ఇచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రి, రెండు వందల కోట్ల రూపాయల వ్యయంతో సమగ్ర పాఠశాల, ఉపకారాగారం, న్యాయస్థానం, రెవెన్యూ విభాగ కార్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు పట్టణాభివృద్ధికి పదిహేను కోట్ల రూపాయలు, పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ద్వారా ఐదు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే వర్ధన్నపేట పట్టణం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మి తప్పుదారి పట్టవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు, పట్టణ స్వయం సహాయక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శివగిరి ప్రతిక్షణం చుట్టూ భూమి పూజ చేసిన వేల్పుల గట్టయ్య స్వామి



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామ శివారులో గల ఓం శ్రీ ఓం బండల గట్టు శివ గిరి ప్రదక్షిణ చేసే శిఖరం మీద అరుణ చలం లాగ శివ గిరి ప్రదక్షిణచేసే శిఖరంచుట్టు రోడ్డుకోసం వేల్పుల గడ్డయ్య స్వామి భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఫతేపూర్ బండల గట్టు పై వేసినటువంటి అష్ట నామాల శివగంగేశ్వ రి మాట్లాడుతూ అష్ట నామాల శివగంగేశ్వరి దేవాలయాన్ని సందర్శించుకుంటే అన్ని కోరికలు నెరవేరుతాయని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయం అందం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూమి చేస్తున్న శివ స్వాములు, భక్తులు ఓం నమః శివాయ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భైరవగుట్ట ను కాపాడుకుందాం భవ్య మందిరము నిర్మించుకుందం



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రం నుంచి పల్లగుట్టకు పోయే రోడ్లో గల తలకాయల గుట్టపై భైరవగుట్ట ను కాపాడుకుందాం,భవ్య మందిరము నిర్మించు కుందమని ప్రధానపూజారి,శ్రీశ్రీశ్రీ వైద్యనాథస్వామి దేవాలయం భైరవ గుట్టజగత్ గురువు భూనేటి కిషన్ రెడ్డి శివ స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకకల్యాణార్థం భగవత్ భక్తులకు తెలియపరుచు మహాదేవుడు శ్రీ వైద్య నాథ స్వామి వారి మహిమలు కలిగిన దేవుడు అన్ని విధాల కరుణిస్తాడని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించు కోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి భాధ్యత

### వంగర సబ్ ఇన్స్పెక్టర్ దివ్య




**భీమదేవరపల్లి/జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ జి.దివ్య ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన "అరైవ్ అండ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ దివ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిదన్నారు. కుటుంబంలో ఒక వ్యక్తి మరణించడం అంటే మన మధ్యనుండి వెళ్లిపోవడం కాదు ఒక కుటుంబం రోడ్డు మీద పడడం అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలకు కారణమన్నారు. పోలీసులు వెహికల్ చెకింగ్ చేసి జరిమానా విధించిన, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన చాలా మంది వాహనదారులు మమ్మల్ని తిట్టుకున్న, వారు జాగ్రత్తగా గమ్యం చేరడం కోసం తనిఖీలు చేస్తామన్నారు. అంతే కానీ ప్రజలను ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశ్యం కాదని చెప్పారు. దయచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా భాద్యత వహించాలని కార్యక్రమంలో ప్రజలతో ప్రమాణం చేయించారు.

## వడ్డెర సంఘం అభివృద్ధికి కృషి చేస్తా..

### మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మిశెట్టి రమేష్



**భీమదేవరపల్లి/జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సోమవారం వడ్డెర సంఘం సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు వడ్డెర సంఘం మండల శాఖ ఎన్నిక చేపట్టారు. వడ్డెర సంఘం మండల శాఖ అధ్యక్షుడిగా బొమ్మిశెట్టి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వడ్డెర సంఘం అభివృద్ధి, కుల ఐక్యత, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో సంఘం మండల అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు అయిలమల్లు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన వడ్డెర సంఘం రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## గోసంగి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**భీమదేవరపల్లి/జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో సోమవారం గోసంగి కుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గోసంగి కుల సంక్షేమ సంఘం కన్వీనర్ చుంచు మల్లయ్య, హనుమకొండ జిల్లా నాయకులు చుంచు వెంకటేష్, సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బొల్లంపల్లి కుమారస్వామి, గోసంగి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బొల్లంపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా బొల్లంపల్లి శ్యామ్, ఉపాధ్యక్షులు బొల్లంపల్లి మనోహర్, రాజకిషన్, ఇటికాల సదానందం, బొల్లంపల్లి రవి, సహ కారదర్శులు సోరుపాక అనిల్ కుమార్, బొల్లంపల్లి మొగిలి, బొల్లంపల్లి సదానందం, గొర్రె రవీందర్, కోశాధికారి బొల్లంపల్లి రాజుకుమార్, బొల్లంపల్లి నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొల్లంపల్లి రాజు, ప్రచార కార్యదర్శిగా థైదల ఐలయ్య, సంఘ గౌరవ సలహాదారులుగా బొల్లంపల్లి కుమారస్వామి, బొల్లంపల్లి పెద్ద ఓదెలు, బొల్లంపల్లి నారాయణ, బొల్లంపల్లి రాజయ్య, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## వర్ధన్నపేటలో బాలికల కోసం

## స్వరక్షణ కరాటే శిక్షణ ప్రారంభం




**వర్ధన్నపేట/ జనవరి19(జర్నలిస్ట్ వార్త)** వర్ధన్నపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన స్వరక్షణ కరాటే శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణను కరాటే మాస్టర్ పోలేపాక అభిషేక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రిబ్బన్ కటింగ్ చేసి తరగతులను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ శిక్షణ బాలికలకు శారీరక బలం, ఆత్మవిశ్వాసం కల్పిస్తుంది. అవసరమైన సందర్భాల్లో తమను రక్షించుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ అవకాశాన్ని అందించిన ముఖ్యమంత్రి కి మన కృతజ్ఞతలు, అన్నారు. వర్ధన్నపేట మండల కరాటే ఇంచార్జి మాస్టర్ అభిషేక్ ను అభినందిస్తూ, గత మూడు సంవత్సరాలుగా స్వయంగా శిక్షణ అందించడం గొప్ప పని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని బాలికలు స్వరక్షణ పట్ల అవగాహన పెంపొందించి, భవిష్యత్తులో సురక్షితంగా ఉండేందుకు శిక్షణ పొందుతున్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**రాయపర్తి/జనవరి 19(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బోలేపల్లి సీతమ్మ అనారోగ్యంతో మరణించగా సోమవారం ఆమె పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాలీహరిసింగ్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,మందాటి సుదర్శన్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు భూడిద రవి,పాల శ్రీను,లేక్కల సతీష్ రేడ్డి,డీజే శ్రీను,గుగులోత్ యాకుబ్,బండపెల్లి వెంకన్న, గుంట శ్రీను,రావుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి బీజేపీ అండ



**చిల్పూర్/జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):** జనగామ జిల్లా స్టేషన్ఘనపూర్ నియోజకవర్గం చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ గ్రామ బూత్ అధ్యక్షులు దోరం శ్రీనివాస్ (04-01-2026న అనారోగ్యంతో మృతి) కుటుంబానికి బీజేపీ అండగా నిలిచింది. పార్టీ చేపట్టిన ఫండ్ కలెక్షన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) తమ వంతు సహాయంగా రూ. 5,000లను మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు గ మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్త కుటుంబానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి పునాది అని, కష్టకాలంలో వారికి సహకారం అందించడం పార్టీ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## రాష్ట్రస్థాయి థాంగ్ టా పోటీలకు బయ్యారం విద్యార్థుల ఎంపిక.



**బయ్యారం/జనవరి 19(జర్నలిస్ట్ వార్త);** రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ థాంగ్ టా పోటీలకు బయ్యారం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.ఆదిత్య ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి సోమవారం తెలిపారు. నవంబర్ 9న జరిగిన జిల్లా స్థాయిలో పోటిల్లో గోల్డ్ మెడల్ సాధించి ఈ నెల 19,20,21,తేదీలలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ నెల్లికుదురులో నిర్వహించే థాంగ్ టా పోటీలలో మహబూబాబాద్ జిల్లా తరఫున ఆదిత్య పాల్గొంటారని ఎంఈఓ దేవేంద్ర చారి,పాఠశాల పీడి సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్యను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్



**రాయపర్తి/జనవరి 19(జర్నలిస్ట్ వార్త):** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పేరికేడు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళలకు సోమవారం సర్పంచ్ తీగల సాయిలు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి దామోదర్, ఉప సర్పంచ్ దూరిశెట్టి రమేష్, గ్రామ ఉప సర్పంచ్ దురిశెట్టి రమేష్,ఎడ్లపెల్లి నరేందర్రావు,ఆకారపు వెంకటాచారి,గడ్డం సుధాకర్, బండి రాజేంద్రప్రసాద్, CA లు బొమ్మెర రమ, బొమ్మెర మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందలో స్వచ్ఛతకు శ్రీకారం

## : సర్పంచ్ సాంబయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్



**వర్ధన్నపేట/జనవరి19 (జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు, అధికార యంత్రాంగం కలిసి ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి సర్పంచ్ స్వయంగా పాల్గొని గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఇంటింటి చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని గ్రామస్తులకు సూచించారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని, ఓపెన్ డిఫికేషన్ పూర్తిగా నిలిపివేయాలని అవగాహన కల్పించారు. ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భూగర్భ జలాల అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, శుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించుకోవచ్చని సర్పంచ్ బేతి సాంబయ్య అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామస్తులంతా భాగస్వాములై సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినా కుటుంబాన్ని వదలని స్నేహబంధం



**వర్ధన్నపేట/జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):** స్నేహం మాటలకే కాదుడ ఆచరణకూ అర్థమని మరోసారి నిరూపించారు బొక్కలగూడెం గ్రామానికి చెందిన చిన్ననాటి మిత్రులు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బెల్లం సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన మిత్రులు, కన్నీటి మధ్య ఓదార్పునిస్తూ కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనంగా మిత్రులంతా కలిసి రూ. 15,000/-ల ఆర్థిక సహాయం అందించారు. కష్టకాలంలో చూపిన ఈ మానవత్వం గ్రామ ప్రజల హృదయాలను హత్తుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్‌తో పాటు దేవేందర్, సోమయ్య, రమేష్ చేరాలు, సంతోష్, కుమారస్వామి, రాములు, చంద్రయ్య, అరుణ, శ్రీలత, లక్ష్మీ, నరసమ్మ, చైనా బేగం, వెంకన్న, శ్రీను, పటాన్నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# చిరునవ్వుల సుబ్బుకు కన్నీటి నివాళి

## కుటుంబానికి అండగా ఉంటానన్న దుండేటి వీరారెడ్డి



**తల్లాడ/జనవరి19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల పరిధిలో ఇటీవల కాలంలో కన్నుమూసిన గొల్లమందల శ్రీనివాసరావు (సుబ్బు)కు గ్రామస్తులు, రాజకీయ నాయకులు ఘనంగా శ్రద్ధాంజలి ఘట్టించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

దుండేటి వీరారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మంచితనానికి మారుపేరు సుబ్బు. ఎప్పుడూ ముఖంపై చిరునవ్వుతో ఉండే ఆయన వ్యక్తిత్వం మా అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. సుబ్బు కుటుంబానికి నేను మాత్రమే కాకుండా నా కుమారులు కూడా అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. ఈ విషయమై అమెరికా, హైదరాబాద్ నుంచి తనతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు.

అనంత లోకాలకు వెళ్లిన సుబ్బు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ శ్రద్ధాంజలి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు. మల్లారెడ్డి, సత్తిరెడ్డి, వార్డు మెంబర్లు ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, తేల్లపుట్ట వెంకటి, మేరుగు రాజేశ్వరి తదితరులు పాల్గొని సుబ్బుకు నివాళులర్పించారు.



# మత్తు మద్యానికి యువత బానిస కావొద్దు: ఎస్ఐ సాయిబాబు

**వర్ధన్నపేట/జనవరి19 (జర్నలిస్ట్ వార్త):**
రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్ఐ సాయిబాబు మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలు, మద్యానికి బానిస కావడం వల్ల తమ భవిష్యత్తుతో పాటు కుటుంబాల జీవితం కూడా నష్టపోతుందని హెచ్చరించారు. మత్తు అలవాట్ల కారణంగా రోడ్డు ప్రమాదాలు, నేరాలు



పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వేగ నియంత్రణ పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలను గౌరవించాలన్నారు.

చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించవచ్చన్నారు. యువత చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తుంచుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి, కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ గోడిశాల శ్రీనివాసులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పలువురు నాయకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహబంధానికి నిదర్శనం

## ఇగ్నైటెడ్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

**ధర్మసాగర్ / హనుమకొండ బ్యూరో, జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):**
నిబద్ధత, నిరంతర స్నేహ మాధుర్యానికి నిదర్శనంగా నిలిచిన ఇగ్నైటెడ్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన మిత్రులు 2010 సంవత్సరంలో ఈ సంస్థను ప్రారంభించారు. గత 16 సంవత్సరాల కాలంలో ఉద్యోగోన్నతులు, బదిలీల కారణంగా పూర్వ వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డప్పటికీ, స్నేహబంధాన్ని మరింత బలపరుచుకుంటూ ప్రతి ఏడాది ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి రావుల శ్రీధర్ అధ్యక్షత వహించారు. జండా ఆవిష్కరణ, సామూహిక గీతాలాపన అనంతరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటేశ్వర్లు సంస్థ కార్యకలాపాల




నివేదికను, కోశాధికారి మోహన్ ఆర్థిక నివేదికను సభ ముందుంచగా, సభ్యులు వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. తదుపరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సమావేశంలో నూతన కమిటీని రెండేళ్ల కాలానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, ధర్మసాగర్ ప్రధానోపాధ్యాయులు వెంగ్గల మురళిని అధ్యక్షులుగా, మల్లేశాన్ని ప్రధాన కార్యదర్శిగా, వీర రాఘవను కోశాధికారిగా ఎంపిక చేశారు. శ్రీధర్, ప్రకాష్, సంపత్, వెంకటేశ్వర్లు, సందీప్ ఉపాధ్యక్షులుగా, రంజాన్, కిరణ్, సురేష్, జగత్, ఈశ్వర్లును కార్యదర్శులుగా నియమించారు. మోహన్, సతీష్, అశోక్‌లను ఆడిట్ కమిటీ సభ్యులుగా నియమించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మనోజ్, నరసింహారావు, తెలుగు యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ గడ్డం వెంకన్న, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరికిపండ్లను సలహా సభ్యులుగా ఎన్నుకున్నారు. ముగింపు సభలో నూతన అధ్యక్షులు వెంగ్గల మురళి మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యున్నతి, సభ్యుల సంక్షేమానికి దోహదపడే వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు. అనంతరం సభ్యులందరూ ధర్మసాగర్ పెద్ద చెరువు సుందర పరిసర ప్రాంతాలను సందర్శించి, ఆత్మీయ వాతావరణంలో సందడి చేశారు.

# 1989 ఎస్సై బ్యాచ్‌కు గర్వకారణంగా కె.ఆర్. నాగరాజు

## విజయవాడలో రీయూనియన్ కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే









**విజయవాడ/జనవరి 19 (జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ నగరంలోని ఎన్ఏసీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన 1989 ఎస్సై బ్యాచ్ రీయూనియన్ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా బ్యాచ్‌లో మృతి చెందిన పోలీస్ అధికారులకు పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటిస్తూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం 5వ పోలీస్ బెటాలియన్‌లో శిక్షణ పొందిన రోజుల్ని స్మరించుకుంటూ అప్పటి అనుభవాలు, మధుర జ్ఞాపకాలను సహచరులతో పంచుకున్నారు. కార్యక్రమంలో సహచరులతో ఆత్మీయంగా మమేకమై ఉత్సాహంగా డాన్స్ చేస్తూ సందడి చేశారు.

1989 ఎస్సై బ్యాచ్‌లో ఎస్ఐ స్థాయి నుంచి ఐపీఎస్ అధికారిగా ఎదిగి, కమిషనర్ హోదాలో పదవీ విరమణ చేసిన అనంతరం ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి, ప్రజల చేత ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తిగా కె.ఆర్. నాగరాజు పోలీస్ శాఖకే కాదు, మొత్తం 1989 బ్యాచ్‌కు గర్వకారణంగా నిలిచారని ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. ఆయన ప్రయాణం యువ పోలీస్ అధికారులకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటమే లక్ష్యం

## -23న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ







**సూర్యాపేట/ జనవరి 19(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23న జరగనున్న జిల్లా నాలుగో మహాసభను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం తుంగతుర్తి, హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో జర్నలిస్టుల సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ పాల్వాయి జానయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోందని తెలిపారు. ఈనెల 23న జరగబోయే సూర్యాపేట జిల్లా నాలుగో మహాసభకు జిల్లాలోని ప్రతి జర్నలిస్టు తప్పనిసరిగా హాజరై, మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల మంజూరులో జాప్యం చేయకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్ హక్ కమిటీ కోకన్వీనర్లు ముషం హరిప్రసాద్, శ్రీరాముల కృష్ణ, లింగాల సాయి గౌడ్, వంగాల వెంకన్న, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్, తుంగతుర్తి మండల విలేకరులు ఎండి నజీర్, ఓరుగంటి శ్రీనివాస్, గుండగాని రామకృష్ణ, తడకమల్ల సురేష్, తడకమల్ల రమేష్, షేక్ జానీ, రమేష్, చిన్న లక్ష్మయ్య, శ్రీహరి, రహీము, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.